బీఆర్ఎస్ జోరు

- గులాబీమయంగా తలమడుగు
- వెయ్యి బైక్‌లతో భారీ ర్యాలీ
- నృత్యాలతో హోరెత్తించిన మహిళలు
- పలువురి చేరిక..
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రామన్న, బోథ్ అభ్యర్థి జాదవ్

బజార్‌హత్నూర్ :శారదమాత వద్ద పూజలు చేస్తున్న అనిల్ జాదవ్

తలమడుగు, అక్టోబర్ 25 : మండలంలో బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌కు మద్దతుగా నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ బుధవారం విజయవంతమైంది. మండలంలోని దేవాపూర్ ఎక్స్ రోడ్డు అనిల్ జాదవ్‌కు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. దాదాపు వెయ్యి ద్విచక్ర వాహనాలతో దేవాపూర్ నుంచి మొదలైన బైక్ ర్యాలీ పల్లి ఎక్స్‌రోడ్డు, భరంపూర్, అర్లి, రుయ్యాడి, తలమడుగు, కొత్తూరు, సుంకిడి, ఉండం గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగింది. జెండాలతో గ్రామాలు గులాబీమయమయ్యాయి. సుంకిడి గ్రామం వద్ద కార్యకర్తలు, అభిమానులు అనిల్ జాదవ్‌కు గజామాలతో సత్కరించారు. అనంత రం ఉండం సమీపంలో గల ఆయుషా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి కార్యకర్తల సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. వారితో పాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న, బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ గొడాం నగేశ్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి హాజరయ్యారు. వివిధ గ్రామాలకు చెందిన యువకులు పార్టీలో చేరారు. మహిళలు బతుకమ్మ పాటలపై నృత్యాలు చేశారు. ఉమ్రి గ్రామానికి చెందిన గిరిజనులు వారి సాంప్రదాయ నృత్యంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ బోథ్ ఎమ్మెల్యేగా అనిల్ జాదవ్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మే పరి స్థితిలో లేరన్నారు. దేశంలో ఎక్కడా లేని పథకా లను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు. మండలంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో కష్టపడి పని చేసి బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించాలన్నారు. నియోజకవర్గంలోని తలమడుగు మండలం అత్యధిక మెజార్టీ ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తోట వెంకటేశ్, జిల్లా నాయకులు పిడుగు సంజీవ్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, వసంత్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కంది నర్సిములు, పిడుగు అభి రాం రెడ్డి, మొట్టె కిరణ్, జీవన్ రెడ్డి, అబ్దుల్లా, రంజిత్ రెడ్డి, మడూరి మల్లేశ్, రమాకాంత్, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా..

బజార్‌హత్నూర్, అక్టోబర్ 25 : ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి.. ఆభివృద్ధి చేసి చూపిస్తా.. అని బీఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పూలాజీబాబా కాలనీలోని శారదామాత నిమజ్జన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని పాత బస్టాండ్ నుంచి మహిళలు, గ్రామస్తులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారికి వేదపండితుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పులాజీబాబా కాలనీలోని అంతర్గత రోడ్లు నిర్మిస్తామని, కాలనీ వాసులకు పక్కా ఇండ్లు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. నాయకులు మడిగే రమేశ్, అల్కె గణేశ్, నానం రమణ, చట్ల ఉత్తం, కొత్త శంకర్, చట్ల గజ్జయ్య, చట్ల వినల్, తూరటి భోజన్న, జ్ఞానే శ్వర్, యోగి, శ్రీనివాస్, మల్లేశ్, నానం రమణ, పులాజీబాబా కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు : బైక్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు

తలమడుగు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న
- పార్టీలో పలువురి చేరిక

ఎదులాపురం, అక్టోబర్ 25 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ నాయకులతోపాటు 200 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆదిలాబాద్‌లోని బంగారుగూడ, దుర్గా నగర్‌కు చెందిన వంద మంది బీఆర్ఎస్‌లో చేరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తు న్నారని తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి ఇంటికీ రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మీ పథకంలో భాగంగా ప్రతి మహిళకు రూ.3 వేల ఆర్థిక సాయం, కేసీఆర్ ఆరోగ్యరక్ష పథకంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 15 లక్షల సాయం, కేసీఆర్ బీమా పథకంలో భాగంగా రూ.5 లక్షలు అందజేయనున్నామని పేర్కొన్నారు. ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు. బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జిగిరి నారాయణ, నాయకులు సలీం, నారాయణ, మహకాల్ అజయ్, కరుణ, మంచాల మల్లయ్య, మల్లేశ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావు సభ ఏర్పాట్ల పరిశీలన

నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ విఠల్

ఉట్నూర్, అక్టోబర్ 25 : ఈ నెల 28న ఉట్నూర్‌కు మంత్రి హరీశ్‌రావు రానున్న నేపథ్యంలో ఖానాపూర్ ఇన్‌చార్జి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ బుధవారంసభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఉట్నూర్ పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ఎంపీడీవో గ్రౌండ్ ను పరిశీలించారు. అనంతరం స్టేజీ ఏర్పాటు, వీఐపీ గ్యాలరీ, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ రషీద్, మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణీ రాజేశ్, నాయకులు సింగారే భరత్, సలీం, ముజీబ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పంజేషా చౌక్ వద్ద బందోబస్తులో ఎస్పీ ప్రవీణ్‌కుమార్, హిందూ ఉత్సవ సమితి సభ్యులు

ప్రతిమలను నిమజ్జనం చేస్తున్న భక్తులు

పోతురాజుల విన్యాసాలు

తల్లీ.. వెళ్లిరా..

- భైంసాలో కనులపండువగా దుర్గామాత ప్రతిమల నిమజ్జనం

భైంసా, అక్టోబర్, 25 : భైంసా లో బుధవారం దుర్గామాత ప్రతిమల నిమజ్జన వేడుకలు కనుల పండువగా సాగాయి. విశ్రాంతి భవనం ముందు, పురాణాబజార్‌లో గల గౌలీ సంఘం దుర్గామాత మండపాల వద్ద ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు పూజలు నిర్వహించి శోభాయాత్ర ప్రారంభించారు. ఈ శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. యువకుల నృత్యాలు, కోలాటాలు, పోతరాజుల విన్యాసాల మధ్య శోభాయాత్ర సాగింది. పట్టణ సమీపంలో గల గడ్డెన్నవాగు ప్రాజెక్టులో దుర్గామాత ప్రతిమలను నిమజ్జనం చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులు ప్రాజెక్టు వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు.

దుర్గామాత విగ్రహం వద్ద హారతి ఇస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నాయకులు

భారీ పోలీసు బందోబస్తు

పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎస్పీతో పాటు ఇద్దరు ఏఎస్పీలు, ముగ్గు రు డీఎస్పీలు సీఐలు 15, ఎస్ఐలు 27, ఇతర పోలీసులు 400 మంది బందోబస్తులో పాల్గొ న్నారు. యువకులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆయా రూపాల్లో ఉన్న దుర్గామాతలను పట్టణ వాసులు పూజలు జరిపారు. శోభాయాత్ర దృశ్యాలను మహిళలు, చిన్నారులు డాబాలపై నుంచి తిలకించారు. భట్టిగల్లీలో తూమోల్ల దత్తాత్రి, తిరుమల హార్డ్‌వేర్ వెంకటేశ్, గొల్ల కుర్మ ఆధ్వర్యంలో ప్రసాదాల వితరణ చేపట్టారు. నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న పలువురికి నీటితో పాటు పులిహోర ప్యాకెట్లను అందజేశారు.